# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ అక్టోబర్ 10 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 87

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD




2లో

సిఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి

# సర్కారు బడి అని గర్వంగా చెప్పుకొనేలా చేస్తాం



'తెలంగాణలో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు.. ఉపాధి పనులకు వెళ్లే కూలీలు సైతం ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఈ పరిస్థితిని మారుస్తాం. సర్కారు బడుల్లో చదువుకుంటున్నామని, చదివిస్తున్నామని గర్వంగా చెప్పుకొనేలా పాఠశాలలను తయారు చేస్తాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

- డీఎస్సీపైనా కుట్రలు పన్నారు..
- అయినా.. 65 రోజుల్లోనే ప్రక్రియ పూర్తి చేశాం
- పదేళ్లు ఉద్యోగాలివ్వకుండా కాలయాపన చేశారు..
- కేసీఆర్.. నిరుద్యోగులు మీ పిల్లల వంటి వారు కారా?
- భారాసకు అధికారం ఇక అందని ద్రాక్షే..
- నాణ్యమైన విద్య అందించే బాధ్యత ఉపాధ్యాయులదే
- టీచర్లకు నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్'తెలంగాణలో తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలంటే తల్లిదండ్రులు నామోషీగా భావిస్తున్నారు.. ఉపాధి పనులకు వెళ్లే కూలీలు సైతం ప్రైవేటు పాఠశాలలకు పంపిస్తున్నారు. ఈ పరిస్థితిని మారుస్తాం. సర్కారు బడుల్లో చదువుకుంటున్నామని, చదివిస్తున్నామని గర్వంగా చెప్పుకొనేలా పాఠశాలలను తయారు చేస్తాం' అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ-2024 విజేతలు 10,006 మందికి హైదరాబాద్ ఎల్‌బీ స్టేడియంలో బుధవారం నియామక పత్రాలు అందజేసే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎం హాజరయ్యారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పలువురు మంత్రులు, ఎమ్మెల్సీలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులుగా ఎంపికైన అభ్యర్థులు తమ కుటుంబసభ్యులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ 'కొట్లాడి.. కోరి తెచ్చుకున్న తెలంగాణలో ఉద్యోగ కలలు నిజమవ్వాలని మీరు భావించారు. నిరుద్యోగ సమస్య తీరుతుందని ఆశించారు. ప్రజలు కేసీఆర్‌కు పాలించే అవకాశం ఇచ్చినా.. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించకుండా పదేళ్లు కాలయాపన చేశారు. రాష్ట్ర



ఆవిర్భావం తర్వాత మూడేళ్లకు 2017లో డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చినా..అది 2019 వరకు సాగింది. ఉపాధ్యాయుల బదిలీలు చేపట్టలేదు.. పదోన్నతులివ్వలేదు. మొన్నటి ఎన్నికల్లో మీరు (నిరుద్యోగులు) కొట్లాడితే మాకు ఉద్యోగాలొచ్చాయి. మరి మా బాధ్యత నెరవేర్చాలి కదా.. అందుకే అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే 30 వేల ఉద్యోగాలిచ్చాం. నియామక పత్రాలిచ్చి వారి కళ్లల్లో ఆనందాన్ని చూశాం. డీఎస్సీ 2024ను కూడా 65 రోజుల్లోనే పూర్తి చేసి ఉద్యోగాలు ఇస్తున్నాం. కార్యక్రమానికి హాజరైన కొత్త ఉపాధ్యాయులు, వారి కుటుంబసభ్యులు ఈ డీఎస్సీని కూడా అడ్డుకోవాలని ఎన్నో కుట్రలు పన్నారు. అన్నిటినీ వ్యూహాత్మకంగా ఎదుర్కొన్నాం. మీ కుటుంబసభ్యులు, మీ కళ్లలో సంతోషం చూడాలనే ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశాం. దీన్ని ఓర్చుకోలేక కొందరు కళ్లల్లో కారం పెట్టుకుంటున్నారు.. నిప్పులు పోసుకుంటున్నారు. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి.. తమ కుటుంబ సభ్యులకుఉద్యోగాలిచ్చుకున్నారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఎప్పుడైనా పేద పిల్లలకు లని ఆలోచించారా? నిరుద్యోగ యువతీయువకులు మీ పిల్లల వంటి వారు కారా? మీరు అసెంబ్లీకి రారు.. సలహాలు, సూచనలు ఇవ్వరు. మేం చేస్తుంటే ఒక్క పనీ జరగనివ్వరు. కేసీఆర్.. తెలంగాణ సమాజంపై మీకెందుకు అంత కోపం? పార్లమెంటు ఎన్నికల్లో భారాస పార్టీకి ఏడు చోట్ల డిపాజిట్ గల్లంతైంది.. 10 చోట్ల గుండు సున్నా. నక్క ద్రాక్షపండ్లకు ఆశపడిన చందంగా ఇక మీకు అధికారం కల్ల' అంటూ సీఎం విమర్శలు చేశారు.



2లో

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు

మండిపడ్డ ప్రధాని మోడీ

## దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జనార్



2లో

## వరదబాధితులకు ఎల్ అండ్ టి భారీ విరాళం

**హైదరాబాద్:**వరద బాధితుల సహాయార్థం తెలంగాణ ముఖ్యమంత్రి సహాయనిధికి నిధులు అందుతూనే ఉన్నాయి. తాజాగా ఎల్ అండ్ టీ సంస్థ రూ.5.50 కోట్ల భారీ విరాళం ఇచ్చింది. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఎల్ అండ్ టీ ఛైర్మన్ కలిసి ఇందుకు సంబంధించిన చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా సిఎం వారిని అభినందించారు.





2లో

## హర్యానా ఫలితాలను విశ్లేషిస్తున్నాం

జమ్మూకశ్మీర్ ప్రజలకు కృతజ్ఞతలు

ఎక్స్‌లో పోస్ట్ చేసిన కాంగ్రెస్ నేత రాహుల్

# దిగ్గజ పారిశ్రామికవేత్త రతన్ టాటా కన్నుమూత

ముంబయి: దిగ్గజ పారిశ్రామికవేత్త, టాటా గ్రూప్స్ గౌరవ ఛైర్మన్ రతన్ టాటా (86) కన్నుమూశారు. ముంబయిలోని బ్రీచ్ క్యాండీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం రాత్రి 11.30 గంటలకు తుదిశ్వాస విడిచారు. రతన్ టాటా మరణ వార్తను టాటాసన్స్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ ధ్రువీకరించారు. రతన్ టాటా మరణ వార్తతో రాష్ట్రపతి ముర్ము, ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్, ప్రధాని మోదీ సహా పలువురు ప్రముఖులు సామాజిక మాధ్యమాల వేదికగా సంతాపం వ్యక్తం చేస్తున్నారు. రతన్ టాటా మరణవార్త తెలిసిన వెంటనే బ్రీచ్ క్యాండీ ఆసుపత్రికి రిలయన్స్ అధినేత ముకేశ్ అంబానీ వెళ్లారు. రతన్ టాటా అంత్యక్రియలను అధికార లాంఛనాలతో నిర్వహిస్తామని మహారాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.



1937 డిసెంబర్ 28న ముంబయిలో నావల్ టాటా– సోనీ టాటా దంపతులకు జన్మించిన రతన్ టాటా.. కార్నెల్ యూనివర్సిటీ నుంచి బీ-ఆర్క్ డిగ్రీ పట్టా పొందారు. 1975లో హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో అడ్వాన్స్‌డ్ మేనేజ్‌మెంట్ ప్రోగ్రాం పూర్తి చేశారు. తన డిగ్రీ పూర్తి కావడంతో రతన్ టాటా.. 1962లో టాటా గ్రూప్‌లో చేరారు. తొలుత టాటా స్టీల్ సంస్థలో షాప్ ఫ్లోర్‌లో ఉద్యోగిగా పనిచేశారు. 1971లో నేషనల్ రేడియో, ఎలక్ట్రానిక్స్ కంపెనీ లిమిటెడ్ డైరెక్టర్ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టారు. ఇక 1991లో జేఆర్‌డీ టాటా నుంచి టాటా సన్స్ ఛైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన ఆయన.. టాటా గ్రూప్‌నకు నేతృత్వం వహించారు. 1990 నుంచి 2012 వరకు టాటా గ్రూప్‌నకు రతన్ టాటా ఛైర్మన్‌గా ఉన్నారు. అక్టోబర్ 2016 నుంచి ఫిబ్రవరి 2017 వరకు తాత్కాలిక ఛైర్మన్‌గా వ్యవహరించారు. 2000లో రతన్ టాటా సేవలను గుర్తిస్తూ భారత ప్రభుత్వం మూడో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మభూషణ్‌ను, 2008లో రెండో అత్యున్నత పౌర పురస్కారమైన పద్మవిభూషణ్‌ను ప్రకటించింది. రూ.10 వేల కోట్ల నుంచి రూ. లక్షల కోట్ల వరకు..

తొలుత టాటా స్టీల్‌లో చేరిన రతన్ టాటా.. అనంతరం గ్రూప్‌ను అంచెలంచెలుగా ప్రగతి పథంలో పరుగులు పెట్టించారు. అనేక అంకుర సంస్థలను ప్రోత్సహించారు. ఆయన భారత పారిశ్రామిక రంగానికి కొత్త దశ, దిశ చూపించారు. దేశ పారిశ్రామిక, వాణిజ్య రంగ పురోగతిలో కీలకపాత్ర పోషించారు. 'టాటా' సామ్రాజ్యాన్ని ఎల్లలు దాటించిన వ్యాపార దిగ్గజంగా నిలిచారు. రూ.10 వేల కోట్ల సామ్రాజ్యాన్ని రూ.లక్షల కోట్లకు చేర్చిన ఆయన.. టాటా గ్రూప్ నుంచి రిటైర్మెంట్ తర్వాత అనేక సామాజిక సమస్యలపై దృష్టి సారించారు. ఆ జన్మాంతం దేశమే ముందు అనే సిద్ధాంతాన్ని ఆచరించారు.

## హర్యానాలో గెలుపును చేజేతులా జారవిడుచుకున్నారు




2లో

అంతర్గత విభేదాలే కాంగ్రెస్ ఓటమికి కారణం

ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ విమర్శలు

## ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యథాతథం



- రెపోరేటు తగ్గింపునకు ఆర్‌బిఐ విముఖం
- విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే నిర్ణయాలు
- వివరాలు వెల్లడించిన గవర్నర్ శక్తికాంత్ దాస్

2లో

# గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

హైదరాబాద్: తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి




వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.



2లో..

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన

ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



2లో..

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో

రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు



# సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి

**మనవరాలి పెళ్లి పత్రిక ఇచ్చి ఆహ్వానం**

**హైదరాబాద్:** తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. సీఎం రేవంత్ రెడ్డితో మాజీమంత్రి మల్లారెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి వచ్చి. తన మనమరాలి పెళ్లి పత్రిక ఇచ్చి ఆహ్వానించారు. పెళ్లి పత్రిక ఇచ్చేందుకు రేవంత్ ఇంటికి వచ్చానని స్పష్టం చేశారు. అంతే తప్ప ఇతర కారణం ఏదీ లేదని తేల్చి చెప్పారు. గతంలో వీరిద్దరూ తెలుగుదేశం పార్టీలో కలిసి పనిచేశారు. ముందుగా మల్లారెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరగా తర్వాత రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. ఆ సమయంలో భూ ఆక్రమణల గురించి ఇద్దరి మధ్య మాటల యుద్ధం తీవ్రస్థాయికి చేరింది. ఆ తర్వాత పరిస్థితులు మారాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడింది. రేవంత్ రెడ్డి సీఎం పదవి చేపట్టారు. దాంతో మల్లారెడ్డి వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఒకానొక సమయంలో మల్లారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నించారని వార్తలు

గుప్పుమన్నాయి. కాంగ్రెస్ పార్టీలో మల్లారెడ్డి చేరికను రేవంత్ రెడ్డి అడ్డుకున్నారని మల్లారెడ్డి అనుచరులు ఆరోపించారు. ఈ క్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఇంటికి మల్లారెడ్డి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది.

## కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

**ముంబయి:** సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ..హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## హర్యానా ఫలితాలను విశ్లేషిస్తున్నాం

న్యూఢిల్లీ:ఎగ్జిట్ పోల్స్ అంచనాలను తలకిందులు చేస్తూ హరియాణా లో కాంగ్రెస్ ఓటమి పాలైంది. ఈ క్రమంలో ఫలితాలపై ఆ పార్టీ అనుమానాలు వ్యక్తంచేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామాల వేళ హరియాణాలో పరాజయంపై కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ తాజాగా స్పందించారు. ఈ అనూహ్య ఫలితాలను తాము విశ్లేషిస్తున్నామని తెలిపారు. ఈమేరకు 'ఎక్స్' ఖాతాలో పోస్ట్ చేశారు. జమ్మూకశ్మీర్ ప్రజలకు నా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గెలుపు మన రాజ్యాంగం సాధించిన విజయం. ప్రజాస్వామ్య ఆత్మగౌరవానికి దక్కిన విజయం. ఇక హరియాణాలో అనూహ్య ఫలితాలపై మేం విశ్లేషణ చేపట్టాం. చాలా అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిని ఎన్నికల సంఘం దృష్టికి తీసుకెళ్తాం. హరియాణాలో పార్టీ కోసం నిరంతరం పనిచేసిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు. ప్రజల హక్కులు, సామాజిక, ఆర్థికన్యాయం, నిజం కోసం మా పోరాటం కొనసాగుతుంది. ప్రజల గళాన్ని మేం వినిపిస్తూనే ఉంటాం అని రాహుల్ గాంధీ రాసుకొచ్చారు. హరియాణాలో వరుసగా


మూడోసారి భాజపా విజయం సాధించింది. బుధవారం వెలువడిన ఫలితాల్లో 90 సీట్లకు గానూ 48 చోట్ల జయకేతనం ఎగురవేసింది. ఉదయం కౌంటింగ్ ప్రారంభం కాగానే కాంగ్రెస్ ఆధిక్యంలో ఉన్నట్లు కనిపించింది. గంట తర్వాత క్రమంగా ఫలితాలు తారుమారవడం ప్రారంభించి చివరకు భాజపా విజయం సాధించింది. కాంగ్రెస్ 37 సీట్ల వద్దే ఆగిపోయింది. కొన్నిచోట్ల మెజారిటీలు అత్యల్పంగా నమోదవడంతో రెండు పార్టీల మధ్య ఓట్ల తేడా స్వల్పంగానే ఉంది. దీంతో ఈ ఫలితాలపై కాంగ్రెస్ నేతలు అనుమానాలు వ్యక్తంచేశారు. ఈసీ పనితీరుతో పాటు ఈవీఎంల పైనా ఆరోపణలు చేశారు. మరోవైపు జమ్మూకశ్మీర్ లో ఇండియా కూటమి ఘన విజయం సాధించింది. ఆర్టికల్ 370 రద్దు, కేంద్ర పాలిత ప్రాంతాలుగా విభజన తర్వాత జరిగిన ఈ ఎన్నికల్లో ఎన్‌సీ, కాంగ్రెస్ కూటమి అధికారాన్ని చేజిక్కించుకుంది. కూటమిలోని ఎన్‌సీ 42, కాంగ్రెస్ 6, సీపీఎం 1 సీటును గెలుచుకున్నాయి. భాజపా 29 సీట్లతో రెండో అతి పెద్ద పార్టీగా అవతరించింది.

## హర్యానాలో గెలుపును చేజేతులా జారవిడుచుకున్నారు

**న్యూఢిల్లీ:** హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీపై గెలుపును చేజేతులారా జారవిడుచుకున్నారంటూ కాంగ్రెస్ పార్టీపై ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ బుధవారంనాడు విమర్శలు గుప్పించారు. తమ ఓటమికి ఈవీఎంలను కాంగ్రెస్ తప్పుపట్టడంపై ఆక్షేపణ తెలిపారు. ఈవీఎంలను తప్పుపట్టడం చాలా సులభమని, ఈవీఎంల వల్ల మీరు (కాంగ్రెస్) నెగ్గినప్పుడు మాట్లాడరని, ఓడిపోతే మాత్రం ఈవీఎంలను తప్పు పడుతుంటారని అన్నారు. ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయేందుకు అనేక ప్రతికూల అంశాలు ఉన్నాయి. హర్యానాలో ప్రభుత్వ వ్యతిరేకత ఉంది. కాంగ్రెస్ పార్టీ అంతర్గత విభేదాల వల్లే బీజేపీ గెలిచింది. పరిస్థితిని బీజేపీ తనకు అనుకూలంగా మార్చుకుందని ఒవైసీ విశ్లేషించారు. పదేళ్ల బీజేపీ పాలనలో ప్రభుత్వ వ్యతిరేకతను కాంగ్రెస్ పార్టీ సమర్ధవంతంగా ఉపయోగించుకుని ఉండాల్సిందని, కానీ ఆ పార్టీ అంతర్గత వ్యవహారాలు బీజేపీకి లబ్ది చేకూర్చాయని అన్నారు. బీజేపీకి ఏ చిన్న అవకాశం ఇచ్చినా ఎన్నికల్లో దానిని తమకు అనుకూలంగా మార్చుకుంటుందని చెప్పారు. బీజేపీ విజయానికి విద్వేష ప్రచారమే కారణమని అనడం సరికాదని 2024 పార్లమెంటు ఎన్నికల తర్వాత కూడా తాను చెప్పానని, సమయం వచ్చినప్పుడు కూడా తాను తరచు ఈ విషయం చెబుతూనే ఉంటానని అన్నారు. 'మరి బీజేపీ విజయానికి కారణం ఎవరు? మీరే (కాంగ్రెస్) ప్రధాన విపక్షంగా ఉన్నారు. బీజేపీని ఓడించే సువర్ణావకాశం మీకు ఉంది. కానీ ఆ అవకాశం ఉపయోగించుకోవడంలో మీరు విఫలం అయ్యారని కాంగ్రెస్ పార్టీని ఒవైసీ తప్పుపట్టారు. హర్యానా ఫలితాలను తాము అంగీకరించడం లేదని, అనేక చోట్ల పోలింగ్ పక్రియలో అవకతవకలు జరిగాయని, ఈవీఎం తప్పిదాలు చోటుచేసుకున్నాయని కాంగ్రెస్ నేతలు పలువురు ఆరోపించారు. హిసార్, మహేంద్రగఢ్, పానిపట్‌లలో 99 శాతం బ్యాటరీ ఉన్న మిషీన్లతో బీజేపీ గెలిచిందని, కాంగ్రెస్ 60-70 బ్యాటరీ లెవల్స్ ఉన్న ఈవీఎంలతో గెలిచిందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ సైతం వివిధ నియోజకవర్గాల నుంచి ఫిర్యాదులు వచ్చాయని, వాటిని భారత ఎన్నికల కమిషన్ దృష్టికి తెస్తామని చెప్పారు. కాగా, ఫలితాలను అప్‌డేట్ చేయడంలో జాప్యం జరిగిందని కాంగ్రెస్ నేత జైరామ్ రమేష్ ఇప్పటికే ఆరోపణలను చేయగా, వాటిని ఈసీఐ నిర్ద్వంద్వంగా

తోసిపుచ్చింది. బాధ్యతారాహిత్యమైన వ్యాఖ్యలని కొట్టిపారేసింది.

# ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు యదాతథం



ముంబై:విశ్లేషకుల అంచనాలకు అనుగుణంగానే రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కీలక వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది. ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధాన కమిటీ సమావేశ నిర్ణయాలను గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. రెపో రేటును 6.5 శాతం వద్ద కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. 2023 ఫిబ్రవరి నుంచి కేంద్ర బ్యాంకు ఈ రేటును ఇలాగే కొనసాగిస్తూ వస్తోంది. ఎలాంటి మార్పు చేయకపోవడం వరుసగా ఇది పదోసారి. 2024-25లో వాస్తవ జీడీపీ వృద్ధిరేటు అంచనా 7.2 శాతం.

రెండో త్రైమాసికంలో 7 శాతం, మూడు, నాలుగో త్రైమాసికంలో 7.4శాతంగా ఉండే అవకాశం. 2025-26 ఆర్థిక సంవత్సరం తొలి క్వార్టర్‌లో 7.3శాతంగా వృద్ధి రేటు అంచనా వేసింది. మెరుగైన వర్షపాతం నమోదు, సరిపడా నిల్వలతో ఈ ఏడాది చివరికి ఆహార ద్రవ్యోల్బణం తగ్గే అవకాశం ఉంది. సెప్టెంబరులో రిటైల్ ద్రవ్యోల్బణం భారీగా పెరగొచ్చని అంచనా. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రిటైల్ ద్రవ్యోల్బణం 4.5శాతంగా ఉండే అవకాశం ఉంది. తయారీ ఖర్చులు తగ్గడం, ప్రభుత్వ విధానాలు, దేశీయంగా పెరుగుతున్న డిమాండ్ తదితర కారణాలతో తయారీ రంగం వృద్ధి చెందుతోంది. ఆర్థిక రంగం స్థిరంగా ఉంది. బ్యాంకుల కార్యకలాపాలు బలంగా ఉన్నాయి. యూపీఐ లైట్ వాలెట్ పరిమితి రూ.2000 నుంచి రూ.5వేలకు పెంపు దేశంలోని సామాన్య ప్రజలకు ఈసారి కూడా ఉపశమనం లేదు. ఇఓఎల పెనుభారం తగ్గలేదు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా , తన పాలసీ రేట్లలో ఎలాంటి మార్పులు చేయలేదు. యథాతథంగా, 6.50 శాతం వద్ద కొనసాగించింది. గత ఏడాది ఫిబ్రవరి నుంచి రిజర్వ్ బ్యాంక్ తన రెపో రేటును అలాగే కొనసాగిస్తూ వస్తోంది. రెపో రేట్‌లో ఎలాంటి మార్పు చేయకుండా, యథతథంగా కొనసాగించడం వరుసగా ఇది పదో సారి. 2024లో ఇది వరుసగా ఐదోసారి. ఆర్‌బీఐ మానిటరీ పాలసీ కమిటీ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ వెల్లడించారు. మానిటరీ పాలసీ కమిటీలోని ఆరుగురు సభ్యుల్లో ఐదుగురు రెపో రేటు తగ్గింపును వ్యతిరేకించారు. దేశంలో రెపో రేటును తగ్గించకూడదంటూ ఐదుగురు సభ్యులు ఓటు వేసినట్లు ఆర్బీఐ గవర్నర్ వెల్లడించారు. ఈ ఏడాది జులై, ఆగస్టు నెలల్లో రిటైల్ ద్రవ్యోల్బణం, 4 శాతం కంటే తక్కువగానే ఉన్నప్పటికీ, రెపో రేటులో కేంద్ర బ్యాంక్ ఎటువంటి మార్పు చేయలేదు. రెపో రేట్‌లో మార్పు ఉండదని మార్కెట్ ముందు నుంచీ ఊహిస్తోంది కాబట్టి, ఇదేమీ ఆశ్చర్యకరమైన నిర్ణయం కాదు.÷పో రేట్ మారదని ముందు నుంచి సిద్ధమైన మార్కెట్, ఆర్‌బీఐ గవర్నర్ ప్రసంగంపై మాత్రం నిశితంగా దృష్టి పెట్టింది. భవిష్యత్ కార్యాచరణ గురించి ఆయన ఏం చెబుతారన్నది ఇటు సామాన్య ప్రజలకు, అటు కార్పొరేట్లకు చాలా కీలకం. దేశ ఆర్థిక వ్యవస్థకు మార్గనిర్దేశర చేసే వ్యాఖ్యలు గవర్నర్ ప్రసంగంలో ఉంటాయి కాబట్టి, ఆయన మాటలను అర్థం చేసుకోవడం ముఖ్యం. ద్రవ్యోల్బణానికి ప్రపంచ ఉద్రిక్తతలు అతి పెద్ద ముప్పుగా పరిణమించాయని అన్నారు. లోహాలు, ఆహార పదార్థాల ధరల్లో ఇటీవలి పెరుగుదల కారణంగా రిటైల్ ద్రవ్యోల్బణం ప్రమాదంలో ఉంది. 2024 జులై, ఆగస్టు నెలల్లో ప్రధాన ద్రవ్యోల్బణం పెరిగిందని, బేస్ ఎఫెక్ట్ కారణంగా చిల్లర ద్రవ్యోల్బణం భారీగా పెరిగే అవకాశం ఉందన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో దేశంలో చిల్లర ద్రవ్యోల్బణం సగటున 4.5 శాతంగా ఉంటుందని ఆర్‌బీఐ గవర్నర్ అంచనా వేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం రెండో త్రైమాసికంలో (జులై-సెప్టెంబర్) ద్రవ్యోల్బణం 4.1 శాతంగా, మూడో త్రైమాసికంలో (అక్టోబర్-డిసెంబర్) 4.8 శాతం, నాలుగో త్రైమాసికంలో (జనవరి-మార్చి) 4.2 శాతం ఉండొచ్చని చెప్పారు. దేశంలో ద్రవ్యోల్బణం రేటును అదుపులో ఉంచేందుకు రిజర్వ్ బ్యాంక్ ప్రయత్నాలు కొనసాగుతున్నాయి. ఇన్‌ఫ్లేషన్ అదుపులో ఉన్నట్లు కనిపించినప్పటికీ, ఆహార ద్రవ్యోల్బణం మాత్రం ఇప్పటికీ లక్ష్యానికి మించి ఉంది. అంటే, దేశంలో ఆహార పదార్థాల ధరలు అదుపులో లేవు.

అందుకే, రెపో రేటును 6.50 శాతంగా కొనసాగించాలని కేంద్ర బ్యాంక్ నిర్ణయించింది.

రెపో రేట్ తగ్గితే, బ్యాంక్ రుణాలపై వడ్డీ రేట్లు కూడా తగ్గుతాయి. రెపో రేట్ తగ్గించకపోవడంతో, కోట్లాది

మంది రుణగ్రహీతలు, బ్యాంకు ఖాతాదార్లు నిరాశకు గురయ్యారు. వడ్డీ రేట్లు తగ్గితే లోన్ తీసుకుందామని ఎదురు చూస్తున్నవారికి కూడా ఇది నిరాశ కలిగించేదిగా ఉంది. పండుగ సందర్భంగా ఆర్‌బీఐ నుంచి మంచి నిర్ణయం వినొచ్చని ఎదురు చూస్తున్న ప్రజలంతా నిరుత్సాహపడ్డారు.



## దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

హైదరాబాద్: పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు.ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ఇప్పటికే స్కూళ్లు, కాలేజీలకు హాలిడేస్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకునే కాలేజీ విద్యార్థులంతా ఊరు బాట పట్టారు. పెద్దలు సైతం తమ తమ సొంతూళ్లకు పయనమవుతుండటంతో ఆర్టీసీ బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. బస్సుల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇప్పటికే ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు రోజులు పోతే.. ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని..

మరిన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు




**హైదరాబాద్:** డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్




**హైదరాబాద్:** అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పొగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు. మనం గల్లా పట్టి అడిగే వరకు ఈ కాంగ్రెస్ పార్టీ మోసం కొనసాగుతూనే ఉంటది. మనం ఏదైనా సమస్య వస్తే కలెక్టర్లకు చెప్పాలంట. ఇంటింటికి ఓట్ల కోసం వచ్చిన వాళ్లను మాత్రం అడగవద్దంట. ప్రజలకు ఏం ఖర్మ. ఎవరైతే మనకు తప్పుడు హామీలు ఇచ్చారో వాళ్లనే పట్టుకోవాలే. కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ నాయకులను పట్టుకొని మనం అడగాలె అని కేటీఆర్ సూచించారు.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS



## దుర్గమాతను దర్శించుకున్న కాంగ్రెస్ నేతలు.



**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 9:**

జిల్లా కేంద్రంలోని, హౌసింగ్ బోర్డు కాలనీలో గల కౌండిన్య సేన దుర్గామాత నూ బుధవారం కాంగ్రెస్ నేతలు దర్శించుకొని, అన్నప్రసాదమం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ రావ్, న్యాయవాది దేవరజ్ గౌడ్, గోనె శ్రీనివాస్, పంపరి లక్ష్మణ్, దోమకొండ శ్రీనివాస్, తెజపు ప్రసాద్, చీటీపాండురంగారావు, రాజేశ్వర్ రెడ్డి, భక్తులు పాల్గొన్నారు.

## ఆమె ఓ బ్రతుకమ్మ

(- వేగుచుక్క న్యూస్)

ఒంటి ఆకు విస్తరి
వడిచేర్చుకుంటున్నది
అడవిపూలను నైవేద్యం చేస్తూ గుమ్మడి
పరికిణి కట్టుకొని ..!!



పసుపు శోభతో
ఒళ్ళు విరిచిన
స్వర్ణఖండికలు
తంగేడై
తలుక్కుమన్నవి
ఆమె చేతి
ఆహార్యంగా
ఒక వరుసన...

రజిత విరాజితమై
అలసిన అశ్వయుజపు
సెలయేటి నురగలు
గునుగు సనుగులై మారినవి.. అతివ
కాలి అందియలై మరో ప్రక్క...

నల్లని కుంకుమ ఒలికించిన
కులుకుల పట్టకుచ్చుల తునకలు
మగువ మెడలో
మరకతమణులై చేరినవి
ఇంకో దిక్కు....
బంతులు చేమంతులు
కలిసికమ్ముకున్న ప్రకృతి కీర్తి
కదిలే రంగవల్లికలై
అలుగులు పారుతున్నవి
నలుదిశలా.....
పల్లె సింగారం
పట్నాన్ని పొట్లము చేసి
తెచ్చిన వేళ..!!

మునిగంజి రాజేశ్ కుమార్

# కలెక్టరేట్ లో ఘనంగా "బతుకమ్మ" సంబరాలు

## - గౌరీమాతకు పూజలు నిర్వహించిన కలెక్టర్.

**వేగుచుక్క న్యూస్,**

**నిజామాబాద్, అక్టోబర్ 9 :**

బతుకమ్మ పండుగను పురస్కరించుకుని గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వద్ద బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఆయా శాఖల మహిళా ఉద్యోగినులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరై ఈ ఉత్సవంలో భాగస్వాములయ్యారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్ తదితరులు ఈ వేడుకల్లో పాల్గొని గౌరీమాతకు, రంగురంగుల పూలతో ఆకట్టుకునే రీతిలో ముస్తాబు చేసిన బతుకమ్మలకు సాంప్రదాయబద్ధంగా పూజలు చేశారు. అందంగా అలంకరించిన బతుకమ్మలు కనువిందు చేస్తూ, పూల పండుగ ప్రాధాన్యతను చాటాయి. బతుకమ్మ గేయాలను ఆలపిస్తూ మహిళా ఉద్యోగులు యువతులు, మహిళలు లయబద్ధంగా బతుకమ్మ ఆటలాడుతూ ఎంతో ఉత్సాహంగా సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సందడి వాతావరణం నెలకొంది. కార్యాలయ పనివేళలు ముగిసినప్పటికీ ఉద్యోగినులు ఎవరూ ఇళ్లకు వెళ్లకుండా ఎంతో హుషారుగా ఈ ఉత్సవంలో పాల్గొని బతుకమ్మ వేడుక ఔన్నత్యాన్ని చాటారు.
ఈ ఉత్సవాల్లో డీఆర్డీఓ సాయాగౌడ్, టీజీఓల సంఘం అధ్యక్షుడు అలుక కిషన్, రెవెన్యూ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు రమన్ రెడ్డి, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.









# ప్రభుత్వ తీరుపై ఎంఆర్ పిఎస్ ఆగ్రహం.

## - కలెక్టరేట్ వద్ద ధర్నా.

**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 9:**

రాష్ట ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా, డిఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టడం పై ఎంఆర్ పిఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా బుధవారం ఎంఆర్ పిఎస్ ఆధ్వర్యంలో నగరంలో ర్యాలీ నిర్వహించి, కలెక్టరేట్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా
ఎమ్మార్పీస్ జిల్లా అధ్యక్షుడు సరికెల పోశెట్టి మాదిగ మాట్లాడుతూ, వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నామని అన్నారు. దీనితో సుప్రీం కోర్టు ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చిందన్నారు. ఈ తీర్పుతో ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించిందని సంతోషించామని అన్నారు.
రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రం తెలంగాణనే అవుతుందని హామీ ఇచ్చిందన్నారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తూ మాదిగలు, ఉప కులాలకు నష్టం చేస్తుందన్నారు. తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదని అన్నారు.





ఇచ్చిన మాటను మర్చిపోయిన సీఎం రేవంత్ రెడ్డి డీఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా నాయకులు మైలరాం బాలు, యమున, సత్తెక్క, సావిత్రి, పద్మ, భూమన్న, రాజేశ్, ప్రవీణ్, మారుతి, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అమ్మవారికి ఘనంగా అర్బన్ ఎమ్మెల్యే పూజలు.

## - అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్న దన్ పాల్ సూర్య నారాయణ.




**వేగుచుక్క న్యూస్, నిజామాబాద్, అక్టోబర్ 9:**

నగరంలో పలు డివిజన్ లలో గల దేవి మండపాలను బుధవారం అర్బన్ ఎమ్మెల్యే దన్ పాల్ సూర్య నారాయణ గుప్త సందర్శించారు. అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించి, అన్నదాన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు, దేవి నవరాత్రుల సందర్భంగా ఇందూర్ నగరంలో అంగరంగ వైభోవంగా అమ్మవారి ఉత్సవాలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణాలో దసరా, దేవి నవరాత్రులకు ప్రతేక స్థానం ఉందన్నారు. చెడు పై సాధించిన విజయానికి గుర్తుగా దసరా జరుపుకోవడం, దసరా పండుగకు ముందు అమ్మవారి ఉత్సవాలు నిర్వహించి భక్తి శ్రద్ధలతో ఒక్కో రోజు, ఒక్కో రూపంలో అమ్మవారిని అలంకరించి భక్తులకు దర్శనం ఇవ్వడం ప్రతేకం అన్నారు. అమ్మ ఆశీ ర్వాదంతో జిల్లా ప్రజలందరు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని వేడుకున్నారు.

# ధైర్యంతో మహిళలు ముందడుగు వేయాలి.

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్.

## కలెక్టరేట్ లో బతుకమ్మ వేడుకలు.

**వేగుచుక్క న్యూస్, కామారెడ్డి, అక్టోబర్ 9**

మహిళలు అన్నిరకాల సమస్యలను ధైర్యంతో పరిష్కరించుకుంటూ, ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. బుధవారం కలెక్టరేట్ లో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బతుకమ్మ, దసరా పండుగల విశిష్టతను వివరించారు.
మహిళాశక్తి కార్యక్రమాన్ని ప్రతీ మహిళా సద్వినియోగం చేసుకోవాలని, కుటుంబం, పిల్లల భవిష్యత్తు కోసం కష్టపడి పనిచేయాలని సూచించారు. స్వయం సహాయక బృందాలకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వ్యాపార రంగంలో రాణించాలని తెలిపారు. అనంతరం ఉత్తమ మహిళా సంఘాలకు కలెక్టర్ బహుమతులను అందించారు.





మొదటి బహుమతి బిక్కునూర్ మండలం మహిళా సంఘం, ద్వితీయ బహుమతి మాచారెడ్డి మండలం మహిళా సంఘం, తృతీయ బహుమతి సదాశివ నగర్ మండలం మహిళా సంఘం బహుమతులు సాధించారు. ఈ వేడుకల్లో 10 మండలాలు నుండి సుమారు 200 మంది మహిళలు పాల్గొన్నారు. అంతకుముందు బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి మహిళలతో బతుకమ్మ ఆట ఆడారు. తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే బతుకమ్మ పాటలు, ఆటలు కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.శ్రీనివాస్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, సి.పి.ఒ. రాజారాం, జిల్లా సంక్షేమ అధికారి బావయ్య, జిల్లా సమైఖ్య అధ్యక్షురాలు రాజమణి, డి.పి.ఎం. సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.








# ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ

ఫీమేల్ లీడ్ రోల్‌గా సంయుక్త మూవీ క్లాప్ కొట్టిన నటుడు దగ్గుబాటి రానా భీమ్లా నాయక్' సినిమాలో పవన్ కళ్యాణ్, నిత్యా మీనన్ ఒక జంటగా నటిస్తే.. మరో జంటగా రానా దగ్గుబాటి, సంయుక్త నటించారు. ఈ సినిమాలో నిత్యామీనన్ పాత్రకు ఎంత ప్రాముఖ్యత ఉంటుందో అంతే ప్రాముఖ్యత సంయుక్త పాత్రకు కూడా ఉంటుంది. ఆ పాత్రలు వారిద్దరికీ మంచి పేరునే తెచ్చిపెట్టాయి. ఇక ఇప్పటి వరకు హీరోల పక్కన నటిస్తూ సక్సెస్ అందుకుంటున్న సంయుక్త తొలిసారి ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ థ్రిల్లర్‌తో తన సత్తా చాటేందుకు సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటించబోతున్న చిత్రం బుధవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభమవగా.. ఈ సినిమాకు క్లాప్‌ను 'భీమ్లా నాయక్'లో తనకు భర్తగా నటించిన రానా దగ్గుబాటి కొట్టారు. ఈ సినిమా వరుస బ్లాక్‌బస్టర్స్ సినిమాలతో అలరిస్తున్న టాలీవుడ్ లక్కీ చార్మ్ సంయుక్త తొలిసారిగా ఫీమేల్ సెంట్రిక్ మూవీ చేస్తున్నారు. 'సామజవరగమన, ఊరు పేరు భైరవకోన' వంటి సెన్సేషనల్ హిట్ చిత్రాలను అందించిన సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ రాజేష్ దండా నిర్మించనున్న ఈ చిత్రానికి యోగేష్ కెఎంసి దర్శకుడు. మాగంటి పిక్చర్స్‌తో కలిసి హాస్య మూవీస్ ప్రొడక్షన్ నంబర్ 6గా తెరకెక్కనున్న ఈ చిత్రాన్ని సంయుక్తనే సమర్పిస్తోంది. బుధవారం రామానాయుడు స్టూడియోస్‌లో పలువురు ప్రత్యేక అతిథుల సమక్షంలో ఈ సినిమా పూజా కార్యక్రమాలతో గ్రాండ్‌గా ప్రారంభమైంది.




# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్‌ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది.

ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.

# జనక అయితే గనక
## రిలీజ్ ట్రైలర్ విడుదల



టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే..

ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భార్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది. అయితే తాను వాడిన కండోమ్ వలనే ఇలా అయ్యిందంటూ నాసిరకం కండోమ్‌లను సప్లయ్ చేస్తున్న కంపెనీపై కేసు పెడతాడు. అయితే ఈ కేసు మలుపు తీసుకుంది. చివరకు తాను కండోమ్ కంపెనీపై పెట్టిన కేసు గెలిచాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సుహాస్‌తో పాటు, సంగీత్, వేన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.



# రాజేంద్రప్రసాద్‌కు ప్రభాస్ పరామర్శ

సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ ఇంట్లో విషాదం చోటుచేసుకున్న విషయం తెలిసిందే. గుండెపోటుతో ఆయన కుమార్తె గాయత్రి గత శనివారం మృతి చెందింది. అయితే రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆమెకు నివాళులు అర్పించడంతో పాటు రాజేందప్రసాద్‌ను పరామర్శించిన విషయం తెలిసిందే. ఇప్పటికే మెగస్టార్ చిరంజీవితో పాటు, ఐకాన్ స్టార్ అల్లు అర్జున్, వెంకటేశ్ తదితరులు ఆయనను పరామర్శించి ధైర్యం చెప్పారు. అయితే కూతురు పోయిన బాధలో ఉన్న నటకిరిటిని తాజాగా నటుడు రెబల్ స్టార్ ప్రభాస్ పరామర్శించాడు. ఆయనకు ధైర్యం చెప్పారు. అనంతరం రాజేందప్రసాద్ కూతురు గాయత్రికి నివాళులు అర్పించాడు. సీనియర్ నటుడు రాజేంద్ర ప్రసాద్ కుమార్తె గాయత్రి గుండెపోటుతో మృతిచెందింది. 38 ఏండ్ల గాయత్రికి గత రాత్రి గుండెపోటు రాగా.. కుటుంబ సభ్యులు హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఏఐజీ దవాఖానలో చేర్చారు. అయితే పరిస్థితి విషమించడంతో ఆమె చనిపోయారు. కాగా, రాజేంద్ర ప్రసాద్‌కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. అలానే గాయత్రి కుమార్తె సాయి తేజస్విని బాలనటిగా మహానటి చిత్రంలో నటించారు.

# త్వరలోనే బాహుబలి పెళ్లి...!



బాహుబలి ప్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుం టుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.

# యానిమల్‌తో ప్రశంసలు .. విమర్శలూ ఎదుర్కొన్నా

నటి తృప్తి డిమ్రి వెల్లడి

యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు. యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు.

అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.

